# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

గురువారం 3 ఆగష్టు 2023 8 పేజీలు


## గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలోని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద మౌలిక వసతుల కల్పనకు కృషిచేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.

2 లో..

## అమ్మపాలు అమృతతుల్యం...

# దివ్యౌషధం





ఆగస్టు 1నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

తల్లిపాలు బిడ్డకు అమృతం, దివ్యఔషధంతో సమానం. అన్ని రకాల పోషకాలు తల్లిపాలలో ఉన్నాయి. రోగాల బారినుంచి బిడ్డను రక్షిస్తాయి. తల్లిపాలు తాగిన పిల్లలు బలంగా, తెలివిగా ఉంటారన్నది శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవం. శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో, రోగ నిరోధక శక్తిని పొందాలంటే తల్లిపాలు పట్టించాల్సిందే. ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాల ప్రాముఖ్యతను చాటేందుకు ఐసీడీఎస్, పోషణ అభియాన్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 1నుంచి 7వరకు తల్లిపాల వారో త్సవాలు నిర్వ హిస్తున్నారు. గర్భిణులు బాలింతలకు అవగాహన కల్పించనున్నారు.

**-ఆరోగ్య ప్రధాయని, వ్యాధులు దరిచేరవు....**

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరునెలల వయస్సు వచ్చేంత వరకు తల్లిపాలు తప్ప మరేం పట్టకూడదు. తల్లి పాలు తేలికగా జీర్ణమవుతాయి. అంతే కాకుండా శుభ్రంగా ఉంటాయి. శ్వాసకోశ, అలర్జీ, ఆస్తమా, చర్మవ్యాధుల నుంచి పిల్లలకు రక్షణ కవచంలా రక్షిస్తాయి.

2లో...



2 లో..

## ప్రతీ నీటిచుక్కను ఒడిసి

# పట్టుకోవాలి

రాష్ట్రమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, వర్షాకాలంలో పడిన ప్రతీ నీటిచుక్కను వృధాపోనీయకుండా భూమిలో ఇంకే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో వర్షపుబొట్టును ఒడిసి పట్టు అనే నినాదంతో వాననీటి సంరక్షణపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాన నీటిని సరైన పద్ధతలో నిలువచేయడానికి ఉద్దేశించిన ఇంకుడు గుంతల నిర్మాణాల వల్ల నీరు సంరక్షించబడి రాబోయే కాలంలో ప్రజ లందరికీ ఉప యోగ పడ తాయని అన్నారు.

## ఖానాపూర్‌లో

# దొంగల బెడద



2లో...

దొంగతనం చేసిన ఇంటిలో పరిశీలిస్తున్న పోలీసుల దృశ్యం



**ఖానాపూర్, ప్రభాతవార్త**

ఖానాపూర్‌లో దొంగల బెడదతో ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు. పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి మూడు ఇళ్లలో దొంగతనం జరిగిందని పోలీఉలు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఒకపేర కాలనీలో తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి బంగారం, వెండి ఇతర వస్తువులను ఎత్తుకెళ్లారన్నారు. ఏడుమల లావణ్య ఇంటికి తాళం వేసి అదే కాలనీలో ఉన్న చెల్లె ఇంటికి రాత్రి .....

## పోలీంగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకై ప్రతిపాదనలు

# సిద్ధం

8లో...



100% స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలి

-జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్

ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం -2023

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లాలో పోలీంగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా శాఖల సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, మోతిలాల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతిమితో కలిసి జిల్లా అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023, పోలీంగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్ల ఎన్నికల అధికారి మాట్లాడుతూ నిస్పక్షపాతంగా, పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లు లేని 100 శాతం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని,ఈ ప్రక్రయలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కీలకమైనదని, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఆయా మండలాల తహసిల్దార్లు ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఓటరు నమోదు, జాబితా సవరణలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

# అమ్మపాలు-అమృతతుల్యం-దివ్య ఔషధం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** తల్లిపాలు బిడ్డకు అమృతం, దివ్యఔషధంతో సమానం. అన్ని రకాల పోషకాలు తల్లిపాలలో ఉన్నాయి. రోగాల బారినుంచి బిడ్డను రక్షిస్తాయి. తల్లిపాలు తాగిన పిల్లలు బలంగా, తెలివిగా ఉంటారన్నది శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవం. శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో, రోగ నిరోధక శక్తిని పొందాలంటే తల్లిపాలు పట్టించాల్సిందే. ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాల ప్రాముఖ్యతను చాటేందుకు ఐసీడీఎస్, పోషణ అభియాన్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 1నుంచి 7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. గర్భిణులు బాలింతలకు అవగాహన కల్పించనున్నారు.

**-ఆరోగ్య ప్రదాయని, వ్యాధులు దరిచేరవు....**

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరునెలల వయస్సు వచ్చేంత వరకు తల్లిపాలు తప్ప మరేం పట్టకూడదు. తల్లి పాలు తేలికగా జీర్ణమవుతాయి. అంతే కాకుండా శుభ్రంగా ఉంటాయి. శ్వాసకోశ, అలర్జీ, ఆస్తమా, చర్మవ్యాధుల నుంచి పిల్లలకు రక్షణ కవచంలా రక్షిస్తాయి. బిడ్డ మానసిక, శారీరక వికాసానికి, దోహదమవుతాయి. అవసరమైన పోషకాలను అందిస్తాయి. రోజులో వీలైనన్ని సార్లు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలి. ఆరు మాసాల తర్వాత నుంచి బిడ్డకు తల్లిపాలతో పాటు సులువుగా జీర్ణమయ్యే అనుబంధ ఆహారం ఇవ్వాలి. రెండేళ్ల వరకు క్రమం తప్పకుండా పాలు పట్టాలి. దీని వల్ల ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుంది.

**-తల్లి శిశువుకు మొదటిసారి ఇచ్చే ముర్రుపాలు తప్పనిసరి....**

బిడ్డ పుట్టిన మొదటి అరగంటలోపు తల్లులకు వచ్చే పాలను ముర్రుపాలు అంటారు. ఇవి ఖచ్చితంగా శిశువుకు పట్టించాలి. దీనివల్ల రోగ నిరోధక శక్తి పెగడమే కాకుండా బిడ్డకు సమతుల్యమైన పోషకాహార పదార్థాలు అందుతాయి. ఇందులో మాంసకృత్తులు, విటమిన్'ఏ' ఉంటుంది. వ్యాధులు దరిచేరకుండా కాపాడుతాయి. శిశువు పేగులను శుభ్రం చేసి మొదటి మల విసర్జనకు తోడ్పడతాయి. తల్లులు సహజంగా బిడ్డకు సరిపడా పాలు రావడం లేదని అనుకోవడం అపోహ మాత్రమే. బిడ్డ పుట్టిన మూడు, నాలుగు రోజుల వరకు పాలు పడవని తేనెనాకించడం, గ్లూకోజ్ నీళ్ల ఇవ్వడం చేయకూడదు.

**-తల్లిపాలు పుష్కలంగా పెరగాలంటే, ఎలాంటి ఆహారం బుజించాలి....**

తల్లిపాలు శ్రేష్టమైనవి గర్భిణులు, బాలింతలు తల్లిపాల విశిష్టతను తప్పకుండా తెలుసుకోవాలి. గర్భం దాల్చినప్పటి నుంచే పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి. మారిన వాతావరణం పరిస్థితుల కారణంగా, ఇంగ్లీష్ మందుల వాడకం, రసాయన ఆహారాల వల్ల తల్లిపాలు 50శాతం మేర తగ్గిపోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు చెప్తున్నాయి. పాలు ఎక్కువగా రావాలంటే తల్లి సరైన పోషకాహారాలు తీసుకోవడం అవసరం ఎప్పుడూ ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండాలి. బాగా నిద్రపోవాలి. చక్కగా ఉడికిన ముడి బియ్యం తినాలి. తేలికగా జీర్ణమయ్యే ఆకుకూరలు, పండ్ల రసాలను తీసుకోవాలి. కారం, పులుపు, చల్లటి పదార్థాలను దూరం పెట్టాలి. మెంతి కూర ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పాలు ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే మెంతులతో చేసిన పదార్థాలను తినిపించాలి. వెల్లుల్లి, కాకరకాయ, బొప్పాయి వంటివి ఎక్కువగా తీసుకోవడం చాల అవసరం. తులసి ఆకులను తేనెతో కలిపి తినాలి. బీన్స్ స్వీట్‌పోటాటో, నల్ల ద్రాక్ష, కర్బూజాతో పాటు బార్లీ జావా, బొబ్బర్లు, జీలకర్ర కూడా తల్లిపాలు పెరిగేందుకు సాయపడతాయి. పాలు, చేపలు, గుడ్లు, వెల్లుల్లిపాయ, తాజా కూర గాయలు, పండ్లు తగిన మోతాదులో తీసుకోవాలి. ఆహారంలో తీపి పదార్థాలు(స్వీటు కాదు) అంటే ప్రకృతిలో సమజంగా లభించే పదార్థాలు ఆరగించాలి.

**-తల్లిపాలతో శిశువుకు కలిగే లాభాలు....**

1.సంపూర్ణమైన సంతులిత ఆహారాన్ని అందుతుంది.

2.బిడ్డకు అవసరమయ్యే విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. బిడ్డను రక్తహీనత నుంచి కాపాడుతాయి. తొలి నెలలో అంటు వ్యాధుల బారినుంచి కాపాడుతాయి.

03.బిడ్డ మనోవికాసానికి తోడ్పడుతాయి. బిడ్డ మృదువైన మల విసర్జనకు మల బద్ధకం సమస్య నివారణకు తోడ్పడుతాయి. జీర్ణవ్యవస్థ వృద్ధి చేస్తాయి.

04. డయేరియా, నిమోనియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుతాయి. క్యాన్సర్, చెవికి సంబంధించిన వ్యాధులు, గుండె జబ్బుల బారి నుంచి రక్షణ కల్పిస్తాయి. ఎలర్జీ, ఆస్తమా, డయాబెటిస్ వంటి వ్యాధులు దరిచేరవు. బాల్యం, యవ్వనంలో ఊబకాయం వచ్చే ప్రమాదం తక్కువ. తల్లులు తమ పిల్లలకు చనుబాలు ఇవ్వడం వల్ల జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారు. తల్లి బిడ్డల మధ్య భావోద్వేగా సంబంధం బలపడుతుంది.

-పాలు పట్టే తల్లులకు కలిగే లాభాలు... సూచనలు...

గర్భానికి పూర్వం ఉన్న బరువును తిరిగి పొందుతారు. రొమ్ము, గర్భసంచి క్యాన్సర్లు రావు. మలి వయసులో వచ్చే ఆస్టియో పోరొసిస్(ఎముకల బలహీనత) నుంచి కాపాడుతుంది. తల్లి పాలు ఇచ్చే సమయంలో విడుదలయ్యే హార్మోన్ ఆక్సిటోసిన్, గర్భాశయం సంకోచించడంలో సహాయపడుతుంది. ప్రసవానంతరం రక్తస్రావం అయ్యే అవకాశాలు తగ్గిస్తుంది. డెలివరీ తర్వాత వేగంగా కోలుకోవడానికి వీలు కల్పిస్తుంది. పాలిచ్చే తల్లులు ప్రసవానంతర డిప్రెషన్‌తో బాధపడుతున్నారని తెలిసింది. పాలు ఇవ్వడం వల్ల ఈ సమస్య తగ్గుతుందని వైద్య నిపుణులు చెప్తున్నారు.

## గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలోని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద మౌలిక వసతుల కల్పనకు కృషిచేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పరిషత్ సీఈఓ రత్నమాలతో కలిసి స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద గ్రామ పంచాయతీలలో చేపట్టే మౌలిక వసతులపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ప్రజా ప్రయోజనం కోసం స్వచ్ఛభారత్ మిషన్ కింద పూర్తి స్థాయిలో



మౌలిక వసతులు కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులతో కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలో చేపట్టిన వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు స్వచ్ఛభారత్ మిషన్ సభ్యులు ఎంపికైన గ్రామ పంచాయతీలలో పర్యటించనున్నందున ఆయా గ్రామ పంచాయతీలలో వాల్ పెయింటింగ్, డంపింగ్ యార్డుల నిర్వహణ, రహదారులు, మురుగు కాలువల పరిశుభ్రత గ్రామాలలోని బహిరంగ ప్రదేశాలలో ఎత్తకుండీల ఏర్పాటు పారిశుద్ధి, నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ ద్వారా తడి, పొడి చెత్తల సేకరణ, వేరు వేరుగా కంపార్ట్‌మెంట్‌ల నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు, పూర్తి స్థాయి అంశాలను పరిశీలించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు, పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలలో మౌలిక
## వసతుల కల్పనకు కృషి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి:** బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పరిషత్ సీఈఓ రత్నమాలతో కలిసి స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద గ్రామ పంచాయతీలలో చేపట్టే మౌలిక వసతులపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ప్రజా ప్రయోజనం కోసం స్వచ్ఛభారత్ మిషన్ కింద పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులతో కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలో చేపట్టిన వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు స్వచ్ఛభారత్ మిషన్ సభ్యులు ఎంపికైన గ్రామ పంచాయతీలలో పర్యటించనున్నందున ఆయా గ్రామ పంచాయతీలలో వాల్ పెయింటింగ్, డంపింగ్ యార్డుల నిర్వహణ, రహదారులు, మురుగు కాలువల పరిశుభ్రత గ్రామాలలోని బహిరంగ ప్రదేశాలలో ఎత్తకుండీల ఏర్పాటు పారిశుద్ధి, నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ ద్వారా తడి, పొడి చెత్తల సేకరణ, వేరువేరుగా కంపార్ట్‌మెంట్‌ల నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు, పూర్తిస్థాయి అంశాలను పరిశీలించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు, పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ నీటిచుక్కను ఒడిసి పట్టుకోవాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి:** బుధవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో వర్షపుబొట్టును ఒడిసి పట్టు అనే నినాదంతో వాననీటి సంరక్షణపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాన నీటిని సరైన పద్ధతిలో నిలువవేయడానికి ఉద్దేశించిన ఇంకుడు గుంతల నిర్మాణాల వల్ల నీరు సంరక్షించబడి రాబోయే కాలంలో ప్రజలందరికీ ఉపయోగపడతాయని అన్నారు. దీనికోసం ప్రతీ ఇంటిపై పడిన వర్షపు నీరు భూమిలో ఇంకేవిధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరికి నీటి సంరక్షణపై అవగాహన కల్పించడం ద్వారా వృధాను తగ్గించడంతో పాటు వర్షపు నీటిని నిల్వచేసి భూగర్భ జలాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.

## ఖానాపూర్‌లో దొంగల బెడద

ఖానాపూర్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ఖానాపూర్‌లో దొంగల బెడదతో ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు. పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి మూడు ఇళ్లలో దొంగతనం జరిగిందని పోలీసులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఒకేరో కాలనీలో తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి బంగారం, వెండి ఇతర వస్తువులను ఎత్తుకెళ్లారన్నారు. ఏడుమల లావణ్య ఇంటికి తాళం వేసి అదే కాలనీలో ఉన్న చెల్లె ఇంటికి రాత్రి పడుకోవడానికి వెళ్లింది. ఇది గమనించిన దొంగలు తలుపులకు వేసిన తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 15 గ్రాముల బంగారం, 22 తులాల వెండిని దొంగలించారని అన్నారు. అలాగే పక్కనే ఉన్న మిట్టపల్లి ప్రవీణ్ అమెరికాలో ఉంటూ తల్లిని కూడా అమెరికాకు తీసుకువెళ్లాడు. ఇంటికి తాళం ఉండడంతో తాళం పగులగొట్టి బీరువాలోని వస్తువులను చిందరవందరగా వేశారు. ఇళ్లంతా వెతికారు ఇంట్లో ఏమీ లేకపోవడంతో అక్కడ ఉన్న మూడు అమెరికా మందు బాటిళ్లను ఎత్తుకెళ్లారన్నారు. దగ్గరలో గల ఎడ్ల భీమేష్ ఇంటికి తాళం ఉండడంతో తాళాలను పగులగొట్టి 20 తులాల వెండి రెండు మాసాల బంగారం చోరీ చేశారన్నారు. వరుసగా మూడు ఇళ్లలో చోరీ చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనల వల్ల స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మొత్తంగా దొంగలు 18 గ్రాముల బంగారం, 25 తులాల వెండి దొంగలించారు. గత



నెలలో కూడా పట్టపగలు దొంగలు పలు ఇళ్లలో చోరీ చేశారు. పోలీసులు దొంగలను మాత్రం ఇప్పటివరకు గుర్తించలేదని ఖానాపూర్‌లో పలువురు అంటున్నారు.

**సమాచారం అందించాలి : ఖానాపూర్ పోలీసులు**

ఖానాపూర్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా తమ ఇంటి నుంచి బయటకు వెళ్ల సమయంలో ఏదైన విలువైన వస్తువులు తమ ఇంట్లో పెట్టి వెళ్లవద్దని, ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతున్న, గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా కనబడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఖానాపూర్ ఎస్సై శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బొగ్గు రవాణ కుంటుపడకుండా చూడాలి

**-సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్.శ్రీధర్**

**-ఏరియాల జనరల్ మేనేజర్లతో ఉత్పత్తి సమీక్ష సమావేశం**

నస్పూర్, ప్రభాతవార్త

వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ ఇతర రాష్ట్రాలలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఎటువంటి ఆటంకం లేకుండా ఏరియాల వారీగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్.శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బుధవారం బొగ్గు ఉత్పత్తి రవాణాపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటుపడకుండా ఏరియాల్లో తీసుకున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన నీటిని తోడి బయటకు పంపిచడానికి అవసరమైతే మరిన్ని పంపులను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని వర్షం వెలిసిన కొద్ది గంటల్లో తిరిగి ఉత్పత్తి ప్రారంభించడానికి సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఆగస్టు నెలలో రోజుకు 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 1.95 లక్షల టన్నుల




బొగ్గు రవాణా జరపాలని, రోజుకు 14లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడానికి ప్రణాళికబద్ధంగా తగు చర్యలు చేపట్టాలని అన్ని ఏరియాల జియంలను ఆదేశించారు. వర్షాలలో కూడా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి నిరాటకంగా సాగేందుకు సింగరేణి నుంచి బొగ్గు సరఫరా చేయడం కోసం కనీసం ఐదు లక్షల టన్నుల బొగ్గు స్టాక్ ఉంచుకోవాలన్నారు. ఏరియాల వారీగా అవసరమైన కొత్త యంత్రాలను తక్షణమే సమకూర్చాలని ఉత్పత్తికి సంబంధించిన అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డైరెక్టర్లకు సూచించారు. అన్ని ఏరియాలోని ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించి ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్ట్లను ఇప్పటికే ఖారారు చేసి ఉంచామని, ఆయా కాంట్రాక్టర్లతో నిర్ధేశిత లక్ష్యాలు మేరకు ఓవర్ బర్డెన్ తొలగింపుకు ఏరియాల జియంలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఓవర్ బర్డెన్ లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అడ్రాయాల లాంగ్ వాల్ భూగర్భ గనిలో తరచూ సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే నిర్దేశిత రోజువారీ బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా లక్ష్యాలు సాధించాలని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి కల్లా కనీసం 720 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని దాటాలని పిలుపునిచ్చారు. కొత్త గనులు సకాలంలో ప్రారంభించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన ఏరియా జీయంలను కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈఅండ్ఎండి. డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.డి కె.శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డి.ఎన్,ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, కార్పొరేట్ జనరల్ మేనేజర్ జక్కవ రమేష్ (సీపీపీ), మల్లెల సుబ్బారావు(ఎంపీ), దేవేందర్ (మార్కెటింగ్), ఎల్వీ సూర్యనారాయణ (సీయంసీ) కొత్తగూడెం నుంచి కార్పొరేట్ ఉన్నతాధికారులు అన్ని ఏరియా నుంచి ఏరియాలో జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేత

**-దళితులందరికి దళిత బంధు తక్షణమే అమలు చేయాలి**

**-బిజేపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

బిజేపి మంచిర్యాల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజేపి స్టేట్ పార్టీ ఆదేశం మేరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వినతి పత్రాన్ని ఎంపీడీవోలకు అందజేశారు. ఇందులో భాగంగా చెన్నూర్ నియోజకవర్గం మందమర్రి మండల ఎంపీడీవోకి నిరుపేద దళితులందరికి దళిత బంధు పథకాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం పంపీణీ చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పత్త శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ దళితులను మొదటి నుండి మోసం చేస్తున్నారని, దళితులకు మాయమాటలు చెబుతూ వారి ఓట్లను దండుకొని ప్రభు త్వంలోకి వచ్చి దళితులకు ఇచ్చిన హామీలను నెవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా మొదట దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, దళితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపీణీ చేస్తానని మాయమాటలు చెప్పి చివరిగా దళితులకు 10 లక్షల రూపాయలు దళిత బంధ పథకం ద్వారా అందరికి ఇస్తానని హామీ ఇచ్చి, ఇప్పుడు మాట తప్పారని దీని మూలంగా తెలంగాణ రాష్ట్రంలోని దళితుల జీవితాలు ఆగమవుతున్నాయని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన దళిత బంధు హామీని తక్షణమే అర్హులైన దళితులందరికి పంపీణీ చేయాలని, లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం



దళితులు చేపట్టడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. అలాగే రానున్న ఎలక్షన్లో ముఖ్యమంత్రి కేసిఆర్కు దళితులు తగిన బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారని, దళితులు తలుచుకుంటే బిఆర్ఎస్ పార్టీ తెలంగాణా రాష్ట్రంలో నామరూపాలు లేకుండా, ఒక మోసపూరిత పార్టీగా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు గుర్తిస్తారు. అనే నినాదంతో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా బొంద పెట్టడానికి సిద్దమవుతూన్నమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ పట్టణ ఉపాధ్యక్షులు జంగపల్లి మల్లయ్య, వైద్య శ్రీనివాస్, పట్టణ ఓబిసి అధ్యక్షులు వీరమల్ల రాజయ్య, కూనమల్ల బాపు, నర్సయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ జక్కుల శ్వేత-శ్రీధర్ అధ్యక్షతన మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనెటి సదానందం, అధికార ప్రతినిధి కాసర్ల యాదగిరి మాట్లాడుతూ బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు తన అనుచరులు అసత్య ప్రచారం చేయడం సరైనది కాదు కొంతమంది డబ్బు సూట్ కేసులతో బెల్లంపల్లి నియోజకవర్గానికి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికల సమయంలో వస్తూ అనేకమైనటువంటి మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకుందామని చూసేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అని కాంగ్రెస్ పార్టీలో ఇంతవరకు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటన కాకపోవడం అందులోనే ఆరుగురు అభ్యర్థులు ఉండడం ప్రతి మండలానికి ప్రతి పట్టణానికి రెండు రెండు పోస్టులు ఉంచుకొని వారిని విమర్శించుకుంటూ ఏదో పేపర్లో ఫోటో రావడానికి మా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పైన అనుచిత వ్యాక్యలు చేయడం చాలా సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం లేక పిచ్చి పిచ్చి వ్యాక్యలు చేస్తున్నారు. ఈ సారి మా పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యనే అని మేము ఘంటాపథంగా చెప్పగలము మీకు దమ్ముంటే ధైర్యం ఉంటే ధైర్యం ఉంటే మీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరో చెప్పండి మళ్లీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మూడవసారి గెలుస్తాడని ప్రతిపక్ష నాయకులు దళిత ఎమ్మెల్యే అని చులకనగా చూసి అబండాలు వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై



పత్రికల్లో, సోషల్ మీడియాలో అవాస్తవాలతో కూడిన దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గెల్లి రాజలింగు, ఎలిగేటి శ్రీనివాస్, అశోక్ గౌడన, గోశిక రమేష్, దామెర శ్రీనివాస్, కొమ్ముల సురేష్, జీలకర వాసు, సీనియర్ నాయకులు నెల్లి రమేష్, ఎరుకల సుందర్ రావు, సముద్రాల మురళి, కేమ్శెట్టి శ్రీనివాస్, చుంచుల వెంకటేష్, దుర్గం శ్రీనివాస్, దుర్గం వినయ్ తదితురులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## పదోన్నతి పొందిన అధికారికి సన్మానం

నస్పూర్, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తూ డిప్యూటి కలెక్టర్గా పదోన్నతి పొందిన కాశబోయిన సురేష్ను వనితా వాక్కు ఫౌండేషన్ సభ్యులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వనితా వాక్కు ఫౌండర్ రంగు వేణు కుమార్ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం మంచిర్యాల జిల్లాలో నిబద్దత, అంకిత భావంతో విధులు నిర్వహించిన కాశబోయిన సురేష్ డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొందడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనితా వాక్కు ఫౌండేషన్ వెంకటస్వామి గౌడ్, జ్యోత్స్న, చంద్రదత్, సునీత, కవిత, శైలజ, సత్యవతి, భావాని, శారద, అనిత తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో గురువారం రోజున నులిపురుగుల నివారణ

**-మాత్రల కార్యక్రమము(నేషనల్ డివామింగ్ డే) డి.ఎం.అండ్ హెచ్వో జి.సి సుబ్బారాయుడు**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త




జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమును ఇటీవల భారీ వర్షాల కారణంగా వాయిదా వేయడం జరిగింది. తిరిగి 03.08.2023 గురువారం రోజున నిర్వహిస్తున్నట్లు డిఎం అండ్ హెచ్వో డాక్టర్ జి.సి సుబ్బారాయుడు డాక్టర్ అనిత తెలియజేశారు. జిల్లా డివిజన్, మండల గ్రామ స్థాయిలోని ప్రతి ప్రభుత్వ ప్రైడేటన పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో 1సం॥నుండి 19సం॥ల పిల్లలందరికి మాత్రలు తప్పకుండా వేయించాలని (తినిపించాలి) నేషనల్ డివామింగ్ డే,03.08.2023 (మిగిలిన, తీసుకోనివారికి) మాప్ అప్ డే 10.08.2023 కండ్ల కలక ఉన్న వారికి, తగ్గిన తర్వాతనే మాత్రలు తినిపించాలి. మాత్రలు ఇంటికి ఇవ్వరాదు ఈ మాత్రలతో ఏలాంటి దుష్ప్రభావాలు లేవు. ఈ కార్యక్రమంలో ఐసిటిఎస్, హెల్త్ ఎడ్యుకేషన్ మున్సిపల్ సిబ్బంది సహకరం, సమన్వయంతో పనిచేసి పిల్లలందరికి దగ్గరుండి తినిపించాలని(మింగించాలి) -మంచిర్యాల జిల్లా డిఎం అండన హెచ్ఓ కోరడమైనది.

## ఉచిత పశువైద్య శిబిరం

జన్నారం, ప్రభాతవార్త

గత నెల రోజులుగా కురిసిన వర్షాలకు అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జన్నారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఆవులు, గేదెలు, దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు గాలి కుంటు టీకాలు, ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు అందించారు. ఈ సందర్భంగా యపశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ ద్వారా ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లచ్చన్న, ఎంపిటీసి రాజన్న, పశు వైద్య శాఖ అసిస్టెంట్ శిరీష, సిబ్బంది రహమాన్, కిషన్, సంజీవ్, సాగర్, వినోద్, ఆదిత్య గోపాల మిత్రలు రాజన్న, రమేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలి

**- ముధోల్ నియోజకవర్గాన్ని ముదిరాజ్‌లకు కేటాయించాలి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాల్లో అత్యంత జనాభా కలిగిన ముదిరాజులకు ఆయా రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు సలేంధర్ శివయ్య ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 17 ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల మినహా మిగతా నియోజకవర్గాల్లో ముదిరాజుల ఓట్లు కీలకంగా ఉన్నప్పటికీ ఆయా రాజకీయ పార్టీలు తమకు సముచిత స్థానం కల్పించడం లేదని ఆరోపించారు. సుమారు 50 నుంచి 60 లక్షల జనాభాతో లక్షలాది ఓట్లతో తాము గెలుపు ఓటములను ప్రభావితం చేస్తున్నప్పటికీ తమను ఓటు బ్యాంకుకు వాడుకుంటున్నారే తప్పా ఆయా పార్టీలు అసెంబ్లీ సీట్ల కేటాయింపులు ముదిరాజులను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. మొత్తం 45 నియోజకవర్గాల్లో ముదిరాజులు తలుచుకుంటే ఆయా పార్టీల భవిష్యత్తు తారుమారు అవుతుందని దానిని గుర్తించాలని సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం పది నియోజకవర్గాల్లో సుమారు రెండు లక్షల ఓట్లు ఉన్నాయని, అందులో అత్యధికంగా ముధోల్ నియోజకవర్గంలో 38 నుంచి 40 వేల ఓట్లు తమ సామాజికవర్గానికి ఉన్నందు వలన నియోజకవర్గాన్ని ముదిరాజులకు కేటాయించా లని ముదిరాజ్ సంఘం నేతలు డిమాండ్ చేశారు. బీసీవర్గాలకు చెందిన వ్యక్తిని సీఎం చేయడానికి ముందుకు వచ్చే పార్టీలకు ముదిరాజులు పూర్తిగా అండగా ఉంటారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు ఈగల పొచ్చన్న, బాపెన్ నర్సింగ్, శ్రీకాంత్, మందుల దేవిదాస్, ఒరుగంటి శ్రీనివాస్, దారవేణి రాము, మాడవేని మోహన్, గంగన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ ఐఎఫ్టీయు కార్మిక గర్జన గోడ ప్రతుల విడుదల

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

బెల్లంపల్లిని బూడిద గడ్డ ఏరియాలోని బుధవారం రోజు ఐఎఫ్‌టియు వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానలలో భాగంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌గా విభజించి బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక వర్గాన్ని బానిసత్వంగా మార్చే ప్రయత్నాలు కొనసాగిస్తుంది. నాలుగు లేబర్ కోడ్లకు వనయతిరేకంగా ఈ నెల 4వ తేదీన ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో కార్మిక గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నాం. శ్రమే సమస్త సంపదలకు మూలం కానీ ఆ శ్రమజీవుల జీవితాలు చీకట్లు కమ్ముకున్నాయి. చాలీచాలని జీతభత్యాలతో ఎలాంటి సామాజిక భద్రత లేని స్థితిలో కార్మికుల కొట్టుమిట్టాడుతున్నారు. శ్రమ పట్ల మాకు గొప్ప గౌరవం ఉందని పాదాలు కడిగి శాలువాలు కప్పి సపాయన్న సలాం అంటూ పేపర్లకు పోజులిచ్చే మోడి, కేసిఆర్‌లకు ఈ శ్రమజీవుల ఆకలికేకలు తెలిసే విధంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది కనీస వేతనాల 5జీవోల గెజిట్ చేయాలి. మిగతా 68 షెడ్యూల్డ జీవోలు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలి.



కాంట్రాక్ట్-అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెడ్యూలరైజ్ చేయాలి, నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలి. అసంఘటిత కార్మికులకు కనీస పెన్షన్, బీడి కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి, ఆటో, మోటారు, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. జంట నగరాల ఆటో మీటర్ చార్జీలు పెంచాలి. మిడ్ డే మిల్స్ కార్మికులకు మూడు వేలు గౌరవ వేతనం కాదు కనీస వేతనాలు ఇవ్వాలి. గ్రామపంచాయతీ సింగరేణి మిషన్ భగీరథ లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులకు పిఆర్సి జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి. భవన నిర్మాణ కార్మికుల హెల్త్ ప్యాకేజిల వైద్యాన్ని కూడా చేర్చాలి. కేజీబివి, మోడల్ స్కూల్స్, హాస్టల్స్, నాన్ టీచింగ్‌వర్కర్స్ బేసిక్ వేతనాన్ని నిర్ణయించి జీతాలు పెంచాలి. ఈ కార్మిక హక్కులను సాధించే దిశగా ఈ నెల 4వ తేదీన చలో హైదరాబాద్ కార్మిక గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేల్సిందిగా కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎస్.డి సయ్యద్ సాజిదన, గోపతి రాయలింగు, దుర్గే ఈశ్వర్, సికిందర్, రమాదేవి తదితరలు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి రవాణాపై
# సమీక్ష సమావేశం

*నస్పూర్, ప్రభాతవార్త*



శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి ఏరియా ఉన్నతాధికారులతో బుధవారం జీయం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బొగ్గు ఉత్పత్తి, రవాణా సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ జూలై నెలలో సాధించిన ఉత్పత్తి, ఆగస్టు నెలలో సాధించాల్సిన ఉత్పత్తి పై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. జూలై మాసంలో వర్షాల కారణంగా ఏరియా నిర్ధేశిత ఉత్పత్తి సాధించలేకపోయామని ఆగస్టు నెలలో ఏరియాలోని భూగర్భ, ఉపరితల గనులు నిర్ధేశిత లక్ష్యాన్ని సాధించడానికి తగిన ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందారం ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, ఇంచార్జి ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సార్పీ గ్రూప్ గనుల ఏజెంట్ గోపాల్ సింగ్, డీజీయం (ఐఈడీ) చిరంజీవులు, డీజీయం (సిహెచ్‌పి) డివి రావు, డీజీయం(ఏరియా స్టోర్స్) యాదయ్య, అన్ని గనుల మేనేజర్లు, గ్రూప్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారి నృత్య ప్రదర్శన

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ఖానా పూర్ మండలంలోని గోసంపల్లి గ్రామానికి చెందిన శివరామకృష్ణ సోని దంపతుల కుమార్తె శాన్వికి నృత్య ప్రదర్శనలో రాణిస్తుంది. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో బుధవారం నిర్వహించిన పోటీల్లో శ్రీకృష్ణ సేవా సమితి నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి మహోత్సవాలు స్వర్ణ నంది పురస్కారం వరించింది. చిన్నారి నృత్యాన్ని తిలకించిన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నృత్య నిర్వాహకులు, నృత్య శిక్షకురాలు నవ్య వినయ్, అభినందించి స్వర్ణ నంది, మెమోంటో అందజేశారు.

# సెల్‌ఫోన్ సీఈఐఆర్ ద్వారా ట్రేస్‌చేసి బాధితునికి అప్పగింత

**- జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*




ఎవరైనా తమ సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్న, చోరీ బాధిలులు తక్షణమే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేస్తే పోయిన సెల్‌ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని నిర్మల్ జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కారత్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకున్న 15 సెల్‌ఫోన్లను వాటి యజమానులకు ఎస్పీ ఆదేశాల మేరకు నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి చేతలు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన ప్రజలు అధైర్యపడకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ నూతన అపికేషన్‌ను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ రవీంధర్ నాయక్, ఐటికోర్ ఇంచార్జి రవికుమార్‌తో పాటు ఐటికోర్ విభాగం సిబ్బంది, సెల్‌ఫోన్ యజమానులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ఇది జల ప్రళయం, సునామీ కంటే తక్కువేం కాదు

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామారావు పాటిల్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



వరద ముంపునకు గురైన పంట పొలాలను, పూర్తిగా పాడైపోయినా ఇండ్లను బుధవారం రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ పరిశీలించారు. నష్టపోయిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. కూలిపోయిన వంతెనను రోడ్లను పరిశీలించి పై అధికారులకు మాట్లాడి ఎల్వత్ గ్రామాన్ని వెంటనే పరిశీలించి, రైతులకు, నిరుపేదలకు తక్షణమే నష్టపరిహారం అందేలా చూడాలని తెలిపారు. వీరితో పాటు ఎల్వత్ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ సంతోష్ పటేల్, అబాజీ పటేల్, తానూర్ మండల నాయకులు జౌల మాజీ సర్పంచ్ చక్రు పటేల్, ముధోల్ మండలం బీజేపీ నాయకులు రమేష్, శ్రీనివాస్, పోతన్న, భూషణ్, భాను, గంగా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక నిర్మాణానికి నావంతుగా సహాయ సహకారం అందిస్తాను

**- బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



బాసర మండలం ఓని గ్రామంలో మొన్నటి అకాల వర్షానికి బాసర నుంచి ఓనికి వెళ్లే రహదారి, బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో బాసర ఓని గ్రామస్థుల రాకపోకలు గత 15 రోజుల నుంచి స్థంభించిపోయాయి. వీటన్నింటిని బుధవారం రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ పరిశీలించి, పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక రహదారి నిర్మాణానికి నావంతు సహాయ సహకారం అందిస్తానని గ్రామస్థులకు తెలిపారు. వీరివెంట నాయకులు కౌట సర్పంచ్ మధుపటేల్ , లక్ష్మి నారాయణ కిర్గుల్ ఎంపిటిసి, మోహన్‌రెడ్డి, దత్తహరి పటేల్, సి.హెచ్.సాయినాథ్, తానూర్ మండల నాయకులు జౌల మాజీ సర్పంచ్ చక్రు పటేల్, ముధోల్ మండలం బీజేపీ నాయకులు రమేష్, శ్రీనివాస్, పోతన్న, భూషణ్, బాను, గంగా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కానికి కృషి

**... ఎంపీపీ ముండే విమలాబాయి**



**వాంకిడి, ప్రభాతవార్త :** వాంకిడి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక దీక్ష శిబిరం వద్దకు స్థానిక ఎంపీపీ ముండే విమలాబాయి వెళ్లి గ్రామ పంచాయతీ కార్మికులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. సమ్మెల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో తీవ్ర అపరిశుభ్రత ఏర్పడిందని, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, మీరు విధుల్లోకి చేరితేనే ఈ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని అన్నారు. మీ యొక్క డిమాండ్స్ వెంటనే జిల్లా మంత్రి, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే ఆత్రం సక్కు దృష్టికి తీసుకెళ్లజ్ల పరిష్కారం అయ్యేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకుడు దీపక్ ముండే మండల గ్రామ పంచాయతీ కార్మికులు గొడిసెల శంకర్, వడ్లూరి ప్రభాకర్, నవీన్ ఉన్నారు.

## విద్యాభివృద్ధికి తోడ్పడాలి

కెరమెరి, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రారంభించిన ఎఫ్ఎల్ఎన్–తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతుందని నోడల్ అధికారి ఆడె ప్రకాష్ అన్నారు. బుధశారం స్థానిక ఉన్నత పాఠశాలలో (మౌలిక భాసా గణిత సామర్థ్యాల సాధన) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. గత సంవత్సరం ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమానికి కొసాగింపుగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని , రెండు రోజుల శిక్షణలో భాగంగా నేర్చుకున్న విషయాలను పాఠశాలలో అమలు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. జిల్లాలో కెరమెరి మండలంను అక్షరాస్యత పరంగా ముందు ఉంచేలా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెరమెరి కాంప్లెక్స్ నోడల్ అధికారి భరత్ రావ్, మండల రిసోర్స్ పర్సన్లు నరేష్, వినిత్‌లు పాల్గొన్నారు.

## మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణి

చింతలమానేపల్లి, ప్రభాతవార్త :



చింతలమానేపల్లి మండల కేంద్రంలో బుధవారం పది మంది నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎస్ఐ వెంకటేష్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సేవ చేయడంలో ముందుండాలని అన్నారు. మా ఫౌండేషన్ స్వచ్చంద సేవా సంస్థ ప్రతినిధి లోడెల్లి ప్రవీన్, జునుగారి శేఖర్, బోర్కుట్ వెంకన్న ఆధ్వ్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీంకరి నారాయణ, రౌతు రాకేష్, భోగ రాజమొగలి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈగా సదాశివ్

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ పట్టణ ఏఈగా సదాశివ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణ ఏఈగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఫెరోజ్‌ఖాన్ నుండి సదాశివ్ ఆసిఫాబాద్ పట్టణ ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో విద్యుత్‌లో అంతరాయం లేకుండా కృషిచేస్తానని తెలిపారు. ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## జడ్పి నిధులతో బోర్‌వెల్‌కు భూమిపూజ

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో జడ్పి నిధులతో మున్నూరు కాపు సంఘానికి మంజూరైన బోర్ మోటారుకు భూమిపూజ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న జడ్పిటిసికి సర్పంచ్ జక్కుల రవీందర్, జక్కుల నాగరాజు, మున్నూరు కాపు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామ్ లింగారెడ్డి, సర్పంచ్ జక్కుల రవి, ఎంపిటిసి నల్వాల రేణుక జలందర్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల యూత్ అధ్యక్షుడు అవదూత మహేందర్, మున్నూరుకాపు సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రొజెక్టర్‌ను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మంత్రి కేటిఆర్ ఆదేశాలతో జడ్పిటిసి పూర్మాని



మంజుల లింగారెడ్డి, ఎంపిపి పడగల మానస రాజుల ప్రత్యేక చొరవతోరూ.లక్షా 75 వేలతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రొజెక్టర్‌ను ఏర్పాటు చేయించగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లింగారెడ్డి, సర్పంచ్ జక్కుల రవి, ఎంపిటిసి నల్వాల రేణుక జలంధర్‌రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల యూత్ అధ్యక్షుడు అవదూత మహేందర్‌లు ప్రొజెక్టర్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని బిఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయులను కోరారు.

## కంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి

**- డాక్టర్ రత్నమాల**

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** కంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ రత్నమాల కోరారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం సీజన్లో వచ్చే కండ్ల కలక కూడా సమస్యలను తెచ్చిపెడుతుందన్నారు. కళ్లు ఎర్రబారిపోయి నీరు రావడం, రాత్రిపూట పూర్తిగా ఊసులతో మూసుకొని పోవడం, ఇసుక పోసినట్లు గరగరలాడుతున్నట్లు అనిపిస్తే డాక్టర్లను సంప్రదించాలన్నారు.ఇంట్లో ఒకరికి ఇలాంటి లక్షణాలు ఉన్నా అందరికీ వస్తుందని తెలిపారు. ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటిని తరచుగా నీటితో కడుక్కోవాలని, వాడిన వస్తువులు వాడొద్దని తెలిపారు. కండ్ల కలక వచ్చిన వ్యక్తులకు దూరంగా ఉండాలని వారు వాడిన వస్తువులు వాడకూడదన్నారు.

**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

## ఆసిఫాబాద్ ఆర్‌డీఓగా కదం సురేష్ బాధ్యతల స్వీకరణ

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారిగా సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఉట్నూర్ ఆర్‌డిఓగా పనిచేసి బదిలీపై ఆసిఫాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారిగా విధుల్లో చేరారు.

## నేడు వాహనాల వేలం

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం, గుడుంబా, దేశీదారు రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలకు నేడు (గురువారం) బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో ఈ వేలం ప్రక్రియ నిర్వహిస్తామని పేర్కొన్నారు. వాహనాలు కొనుగోలు ఆసక్తి గల వారు బహిరంగ వేలంలో పాల్గొనాలని ఇతర వివరాల కోసం 9440902719 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## కుమ్రం భీం జిల్లా డీఐఈఓగా శంకర్

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా డీఐఈఓ (జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాధికారి) గా శంకర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. బుధవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న శ్రీధర్ సుమన్ స్థానంలో రెబ్బెన జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న శంకర్‌కు బాధ్యతలు అప్పగించనున్నారు. కాగజ్‌నగర్ ప్రిన్సిపల్‌గా పాత పోస్టింగ్‌లో శ్రీధర్ సుమన్ కొనసాగన్నుట్లు తెలిసింది.

## రాజన్నను దర్శించుకున్న నూతన ఆర్డీవో మధుసూదన్

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని నూతన ఆర్డీవో మధుసూదన్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేములవాడ డివిజన్‌కు బదిలీపై వచ్చిన సందర్భంగా స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా ఆలయ ఇన్స్‌పెక్టర్ సంకెపల్లి పవన్ శాలువాతో సత్కరించి లడ్డూ ప్రసాదం అందించారు.

# లక్కేరావ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**-లక్కేరావ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం -త్వరలోనే అధికారికంగా సంతాప సభ ఏర్పాటు**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప ఉద్యమ ఆదివాసీ నాయకుడు కనక లక్కేరావు అని మంత్రి అల్లోల ఇంద్రకరణ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మగూడ గ్రామానికి వెళ్లి ఐటీడీఏ చైర్మన్ లక్కేరావ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఐటీడీఏ చైర్మన్ కనక లక్కేరావు గుండెపోటుతో మృతి చెందడంతో పార్టీ గొప్ప ఉద్యమ నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ కనక లక్కేరావు మృతి చెందడంతో కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా లక్కేరావు కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, పీఏసీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అంజద్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, ఎంపీటీసీ కోవ రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు కనక తుకారాం, కనక హనుమంతు, దేవుపూజే మారుతి, పోటే సాయినాథ్; సవాబ్ బేగ్, డీఎస్పీ నాగేంద్ర, సీఐ రామేశ్వర్, ఎస్సై సునీల్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన సాకటి దశరథ్



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న తేలు విశ్వతేజ్ పది సంవత్సరాల క్రితమే తండ్రి మరణించి తల్లి అన్నపూర్ణ ఇటీవల మరణించారు. ఈవిషయం తెలుసుకున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ తన ఇంటికి వెళ్లి అతనికి ధైర్యం చెప్పి భరోసానిచ్చి తనవంతు ఆర్థిక సాయం అందించారు. తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటయాని హామీ ఇచ్చారు. అలాగే బుర్కపల్లి గ్రామానికి చెందిన యువ మోర్చా మండల అధ్యక్షులు బాక్రే లక్ష్మణ్ తాత మంగళ్‌సింగ్ ఇటీవల మరణించారు. ఈవిషయం తెలుసుకున్న సాకటి దశరథ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు హిరాసింగ్, మండల ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్‌సింగ్, బోథ్ అసెంబ్లీ కన్వీనర్ సూర్యకాంత్ గిత్తే, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భీమ్‌రెడ్డి ఉన్నారు.

# కాళేశ్వరం కాలువ నిర్మాణ పనులు పూర్తిచేయాలి

– సమీక్షలు తప్ప నిర్మాణంపై శ్రద్ధ వహించాలి
– కాంగ్రెస్ నేత శ్రీహరిరావు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లాలో 50 వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించాలనన లక్ష్యంతో చేపట్టిన కాళేశ్వరం 27వ నంబర్ ప్యాకేజీ హైలెవల్ కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ నేత కూచాడి శ్రీహరిరావు అన్నారు. దిలావర్‌పూర్ మండలంలోని న్యూలోలం గ్రామం సమీపంలో కాలువ నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకఉలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2009 నుంచి ఈ కాలువ పనులు అస్థవ్యస్థంగా సాగుతున్నాయని విమర్శించారు. నిర్మాణ గడువు ముగిసిందని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్మాణం నత్త నడకన కొనసాగుతుందని విమర్శించారు. ఇందులో జడ్పిటిసి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపి సాద సుదర్శన్, నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, మోమన్‌రావు, కాల్వ లస్మన్న, అర్గుల రమణ, మహేంధర్, సాయన్న, నిమ్మ శ్రీహరి, సలీం, హాఫీజ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీవిభాగం నూతన జిల్లా అధ్యక్షునికి సన్మానం

**కడెం, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన తరి శంకర్‌కి కడెంలో హరిత రిసార్ట్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కడెంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తరి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం 15 సంవత్సరాల నుంచి పార్టీని బలోపేతమే లక్ష్యంగా పనిచేసినందుకు గాను నాకు ఈ పదవి రావడం జరిగింది. ఈ పదవి నాకు మరింత బాధ్యతని పెంచిందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకి అంత కలిసికట్టుగా కృషిచేస్తామన్నారు. ఎన్నికల కమిటి సభ్యులుగా మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నగరి ప్రీతంకి ఉమ్మడి జిల్లా నాయకఉలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రఫిక్, ఇలంగాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యుడు భూమన్న, మైనార్టీ అధ్యక్షులు బబ్లు రాజన్న, రహీమ్, రమేష్, మహిపాల్‌రెడ్డి, బ్రహ్మచారి, నారాయణ, చాంద్‌పాష, కోటయ్య, నర్సయ్య, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కమిటి భవనానికి రూ.లక్ష ప్రొసిడింగ్ కాపీ అందజేత



**లోకేశ్వరం, ప్రభ్భాతవార్త :**
లోకేశ్వరం మండలంలోని మోడం గ్రామానికి జిల్లా పరిషత్ నిధుల నుంచి గ్రామాభివృద్ధి కమిటి భవనానికి లక్ష రూపాయల ప్రొసిడింగ్ కాపీని బుధవారం రోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, సర్పంచ్‌లు ఎల్లన్న, శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, బీఆర్ఎస్ మోల గ్రామ కమిటి అధ్యక్షుడు చిన్నవార్ గంగాధర్, నాయకులు రమేష్, గంజాయి ముత్తన్న, భుజగ గంగాధర్, సత్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు



**ఖానాపూర్, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు భుక్యా జాన్సన్ నాయక్ నాయకత్వానికి ఆకర్షితులై బుధవారం రోజున ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన 50 మంది భుక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలోవారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భుక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం తాను ఎళ్లవేళలా కృషి చేస్తానని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరారని రాబోయే రోజుల్లో మళ్లీ ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మనమందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

# షార్ట్ సర్క్యూట్‌తో పశువుల కొట్టం దగ్ధం



**బేల, ప్రభాతవార్త:**
మండలంలోని పాటన్ గ్రామంలో మంగళవారం రాత్రి ఒంటిగంట సమయంలో అబ్దుల్ తన్వీర్‌కు సంబంధించిన పశువుల కొట్టం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఇందులో ఆస్తి, ప్రాణ నష్టం సంభవించాయి. ఆయనకు సంబంధించిన మూడు ఎద్దులు, ఒక ఆవు సజీవ దహనమయ్యాయి. వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు, పశువుల మేత పూర్తిగా కాలిపోయింది. మరో 110 మందు సంచులు కాలిపోయాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఆయనకు రూ.8లక్షల ఆస్తి నష్టం జరిగిందని వెల్లడించారు తక్షణమే ప్రభుత్వం ఆయనను ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

# ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఎంపీటీసీ ఎలుగు చంటి మాతృమూర్తి మంగళవారం స్వర్గీయులు కావడంతో బుధవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ పార్టీ బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, ఝురి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట కజ్జర్ల గ్రామ ఉప సర్పంచ్ ప్రశాంత్, సంతోష్, అవినాష్, నారాయణ స్వామిరెడ్డి ఉన్నారు.

# ఘనంగా తహసీల్దార్‌కు వీడ్కోలు



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండల తహసీల్దార్ వనజరెడ్డి మంచిర్యాల జిల్లాకి బదిలీపై వెళ్తుండడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, ఝురి సొసైటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్,గ్రామ ఉప సర్పంచ్ ప్రశాంత్, సంతోష్, అవినాష్, నారాయణ, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

# పోలీంగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకై ప్రతిపాదనలు సిద్ధం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో పోలీంగ్ కేంద్రాల హేతుబద్దీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా శాఖల సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, మోతిలాల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతిమితో కలిసి జిల్లా అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023, పోలీంగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్ల ఎన్నికల అధికారి మాట్లాడుతూ నిస్పక్షపాతంగా, పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లు లేని 100 శాతం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని, ఈ ప్రక్రయలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కీలకమైనదని, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఆయా మండలాల తహసిల్దార్లు ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఓటరు నమోదు, జాబితా సవరణలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. టర్నోవర్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌లో భాగంగా జిల్లాలో ఓటింగ్ పరిస్థితులను పరిశీలించి కార్యచరణ రూపొందించాలని, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపారు. ఈ నెల 21న ముసాయిదా జాబితా ప్రదర్శించాలని, ఈ నెల 21 నుండి సెప్టెంబర్ 19వ తేదీ వరకు జాబితా పై ఫిర్యాదులు,



అభ్యంతరాలు స్వీకరంచాలని తెలిపారు. ఆగస్టు 26, 27, సెప్టెంబర్2,3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణాలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని, జిల్లాలో వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, 18 సంవతనరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితా సంబంధించిన 6,7,8 దరఖాస్తు ఫారములు బూత్‌స్థాయి అధికారుల వద్ద తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సెప్టెంబర్ 28వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలు పరిష్కరించడం జరుగుతుందని, అక్టోబర్ 1వ తేదీన భారత ఎన్నికల సంఘం అనుమతి మేరకు పూర్తి వివరాలతో సమగ్రమైన తుది ఓటరు జాబితా రూపొందించి అక్టోబర్ 4వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించాలని, ఈ జాబితా ఆధారంగా వచ్చే సాధారణ శాసనసభ ఎన్నికలు నిర్వహిచండం జరుగుతుందని తెలిపారు. అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను ప్రతి పోలీంగ్‌నియమించాలని, ఇందు కొరకు బి.ఎల్.ఎ. 2 ఏజెంట్ ఫారంను ఈ నెల 21వ తేదీలోగా సంబంధిత ఓటరు నమోదు అధికారికి/సహాయ ఓటరు నమోదు అధికారికి అందించాలని తెలిపారు. పోలీంగ్ కేంద్రాల హేతుబద్దీకరణ ప్రక్రియలో భాగంగా 1వేయి 300 మంది ఓటర్లు దాటిన 25 నూతన పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, 26 పోలింగ్ కేంద్రాలను పూర్తి సౌకర్యాలు గల నూతన భవనాలకు తరలించడం, 31 పోలింగ్ కేంద్రాల పేరు మార్పుకు ప్రతిపాదనలు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి పంపించడం కొరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సూచనలు, సలహాలు, అభ్యంతరాలు అందించాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 726 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఓటు వేసే విధానం తెలిసే విధంగా అవగాహన, శిక్షణ కొరకు జిల్లాలో 4 ఈ.వి.ఎం అవగాహన కేంద్రాలను జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో, చెన్నూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో, బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో, మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ.వి.ఎం సంచార అవగాహన కేంద్రం ద్వారా జిల్లాలోని 3 నియోజకవర్గాలలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని సంచార అవగాహన కేంద్రంపై జూలై 22వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు కార్యచరణ అందించడం జరిగిందని, తదనుగుణంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజ కవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ఎన్నికల డి.టి శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోని 11వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున తల్లిపాల వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా మున్సి పల్ చైర్మన్ జక్కుల శ్వేత -శ్రీధర్ పాల్గొనడం జరిగింది. తల్లి పాల వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలను సీడీపీఓ ఉమాదేవితో కలిసి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మెర్సీ, ఏఎన్ఎమ్ విమల, ఆర్.పి అరుణ, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఆశావర్కర్‌లు, వార్డులో ఉన్న గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బరంపూర్‌ను మండల ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి మండలం ఏర్పాటు కోంస తన వంతుగా కృషి చేస్తానని, సాధన సమితికి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బొల్లారాపు బాబన్న, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్,ప్రభాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కేదారేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాదవ్, రమేశ్‌రెడ్డి,సోమన్న, రంజిత్‌రెడ్డి, సర్పంచ్ మలుకు రాజేశ్వర్, నారాయణరెడ్డి, రఘునాథ్, మల్లేష్, ప్రతాప్ పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటాం

### -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడుతుందని, అధికార యంత్రాంగం సర్వే నిర్వహించిన అనంతరం నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని యాపల్‌గూడ, బూర్నూర్, చిచ్దరి, లోహారా, జమ్ముల్దరి తదితర గ్రామాల్లో పర్యటిస్తూ వరద ముంపుకు గురైన పంట క్షేత్రాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని రైతులతో ఎమ్మెల్యే సమావేశం కాగా భారీ వర్షాలతో జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యేకు రైతులు వివరించారు. కాలినడకన పంట పొలాల్లో కలియ తిరుగుతూ పరిస్థితులను సమీక్షించారు. రైతుల్లో భరోసా కల్పిస్తూ వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గంద్రత్ రమేశ్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, జగదీష్, కుమ్ర రాజు పాల్గొన్నారు.



## ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు గడుపు పెంపు

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటిలో 2023-24 సంవత్సరానికి గాను డిగ్రీలో ఆన్‌లైన్‌లో ప్రవేశానికి గడుపు పెంచడం జరిగిందని ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్ స్టడి సెంటర్ కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాస్ లేదా దానికి సమాన అర్హత కలిగిన అభ్యర్థులు ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్ స్టడి సెంటర్‌లో బీ.ఏ, బీకాం, బీఎస్సి కోర్సులలో అడ్మీషన్‌లు ఆన్‌లైన్ ద్వారా తీసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో అడ్మీషన్‌లు పొందేందుకు ఈనెల 16 చివరి తేదీ అని అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం సెల్ నెం. 9866398678, 9494314314ను సంప్రదించాలని అన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసిన ప్రజా ప్రతినిధులు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దీపక్ తివారిని, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్య తలు స్వీకరించిన దాసరి వేణును జిల్లాలోని ప్రజా ప్రతి నిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం నూతన కలెక్టరేట్‌లోని వారి చాంబర్‌లో జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి , జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జడ్పీటిసిల ఫొరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావులు కలిపి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



ప్రజా ఫిర్యాదులను పరిష్క రించడంలో ఎటు వంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ పోలీ సులకు సూచించారు. బుధ వారం జిల్లాలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీ లించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సీఐ సురేష్, ఎస్ఐలు ప్రవీణ్, మహేందర్, రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలే అమృతం

కడెం, ప్రభాతవార్త :

కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో తల్లిపాల వారోత్స వాల సందర్భంగా అంగన్ వాడీ 1వ సెంటర్‌లో జరపడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాముగౌడ్‌తో పాటు అంగన్‌వాడీ కార్యకర్తల, ఏఎన్ఎం, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

